క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పందలపాకలో అయ్యప్ప పడిపూజ చేస్తున్న స్వాములు

బిక్కవోలు: మండలంలోని పందలపాక గ్రామంలో అయ్యప్పస్వామి ఆలయం వద్ద సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వామి తుమ్మూరి వెంకటరమణ ఆధ్వర్యంలో స్వాములంతా పూజలు చేసి పడి తొక్కారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పడాల సూర్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ పడాల వెంకటరామారెడ్డి, మీసాల అనిల్‌కుమార్, తుమ్మూరి శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన

బిక్కవోలు: మండలంలోని పందలపాక గ్రామంలో సంతోషిమాత ఆలయం వద్ద దేవీన వరాత్రుల ముగింపును పురస్కరించుకుని మంగళవారం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. తొస్సిపూడి, కొమరిపాలెం, ఊలపల్లి, కొంకుదురు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పడాల సూర్యనారాయణ రెడ్డి, బండారు అప్పారావు, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో అన్నదానం

సీతానగరం: శరన్నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని పురుషోత్తపట్నంలో శ్రీగంగా భవాని ఆలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తుల సహాయ, సహకారాలు నిర్వహించారు. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

వేదపండితులు హనుమంతాచార్యులుకు సత్కారం



సంపరలో హనుమంతాచార్యులును సత్కరిస్తున్న భక్తులు

పెదపూడి: మండలంలోని సంపరలో ప్రముఖ వేదపండితులు, అర్చకుడు, ఆధ్యాత్మిక వేత్త ఖండవల్లి హనుమంతాచార్యులును మంగళవారం ఘనంగా సత్కరించారు. గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని నాగిరెడ్డి, విజయదుర్గాదేవి, చెరువుగట్టు, జనార్దన్ కాలనీలో దుర్గాదేవి పీఠాల్లో పూజలు నిర్వహించిన హనుమంతాచార్యులును ఆయా పీఠాల్లోని భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందించారు.

అభ్యసనా వైకల్యాలపై అవగాహన ర్యాలీ



జి.మామిడాడలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈఓ సత్యనారాయణ తదితరులు

పెదపూడి: అందరూ చదవాలి, అందరూ ఎదగాలి, అభ్యసన వైకల్యాలను అధిగమించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎంఈఓ సీవీవీ సత్యనారాయణ అవగాహన కల్పించారు. జి.మామిడాడ గ్రామంలోని జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు, విద్యార్థులతో అభ్యసనా వైకల్యాలపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న అభ్యసన వైకల్యాలను సరిచేయడంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వీ రామారెడ్డి, కె.శ్రీనివాసరావు, జి.నాగేంద్రప్రసాద్, కె.వెంకటరెడ్డి, పి.శ్రీనివాస్, పీ.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన



చంద్రేడులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

రంగంపేట: పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఎస్టీరాజాపురం, వడిశలేరు, రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, ముకుందవరం, ఈలకొలను, అచ్యుతాపురం, వీరంపాలెం, జి.దొంతమూరు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, ఎంపీడీఓ సాయిబాబు, డీటీ రంజిత్ కుమార్, పీఆర్ జేఈ కె.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ పి.వెంకటరత్నం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కందిపప్పు కొందరికే..

- 33 శాతం కార్డులకే మంజూరు
- అసహనం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు



జి.మామిడాడలో ఎండీయూ వాహనం వద్ద సరకులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

పెదపూడి: మార్కెట్‌లో కందిపప్పు ధర ఆకాశాన్నంటుతోంది. ప్రాంతాన్ని బట్టి కిలో కందిపప్పు ఏకంగా రూ.140 నుంచి రూ.170 వరకూ విక్రయిస్తున్నారు. కార్డులందరికీ కిలో కందిపప్పు రూ.67కే అందిస్తామంటూ ఎన్నికలకు ముందు, తరువాత సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్భాటంగా ప్రకటించారు. తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం, పంచదార తప్ప ఇతర సరకులేవీ ఇవ్వడం లేదు. అక్టోబర్ నెలలో కందిపప్పు సరఫరా చేసినా అదీ కేవలం 33 శాతం కార్డుదారులకే ఇచ్చి మమ అనిపించేశారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టేసి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ అమలు చేయని ప్రభుత్వం కందిపప్పు హామీని మాత్రం ఎలా అమలు చేస్తుందిలే అంటూ వినియోగదారులంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అరకొర సరఫరాతో అవస్థలు

అనపర్తి నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల్లో మొత్తం 89,215 రేషన్‌కార్డులు ఉన్నాయి. ప్రతి కార్డుదారుడికి కేజీ చొప్పున కందిపప్పు సరఫరా చేయాల్సి ఉంది. అయితే కేవలం 30,150 కార్డులకే కందిపప్పు సరఫరా చేశారు. అదీ వారం రోజులు ఆలస్యంగా ఇవ్వడంతో ఇప్పటికే బియ్యం, పంచదార తీసుకున్న కార్డుదారులకు కందిపప్పు వచ్చినట్లు కూడా తెలియదు. కందిపప్పు ఆలస్యంగా రావడంతో ఏ మేరకు పంపిణీ అయ్యిందో, ఎవరు తీసుకున్నారో తెలియని అయోమయం నెలకొంది. ప్రభుత్వం అరకొరగా కందిపప్పు ఇవ్వడంతో అధికారులతో పాటు డీలర్లు సైతం తలలు పట్టుకుంటున్నారు. ఎవరికి పంచాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఏ రేషన్ దుకాణం బియ్యం పంపిణీ వాహనం వద్ద చూసినా కందిపప్పు కోసం కార్డుదారులు క్యూ కట్టారు. అయితే చాలామంది డీలర్లు స్టాక్ అయిపోయిందంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఇలా అరకొర సరఫరా చేయడంలో కూటమి సర్కార్ ఆంతర్యమేంటని ప్రశ్నిస్తున్నారు. జగనన్న పాలనలో ప్రభుత్వం ప్రతి కార్డుదారుడికి బియ్యం, పంచదార, ఇతర సరకులు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

కందిపప్పు తక్కువగా వచ్చింది

ప్రభుత్వం రాయితీపై అందించిన కందిపప్పు తక్కువగా వచ్చింది. రంగంపేట మండలంలో సుమారు 20,200 రేషన్‌కార్డులుంటే 7 టన్నుల కందిపప్పు మంజూరైంది. త్వరలో పూర్తి స్థాయిలో పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటాం.
– బాపిరాజు, ఎంఎస్‌వో, రంగంపేట మండలం

అనపర్తి నియోజకవర్గంలో కార్డుదారులకు మంజూరైన కందిపప్పు వివరాలు

మండలం	రేషన్‌కార్డులు	కందిపప్పు	రేషన్ షాపులు	ఎండీయూ వాహనాలు
అనపర్తి	22,277	7800	39	14
బిక్కవోలు	22,952	7850	40	14
పెదపూడి	23786	7500	42	16
రంగంపేట	20200	7000	30	13
మొత్తం	89,215	30150	151	57

హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థి గణేష్‌కు విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయుల అభినందనలు



కోరుకొండలో అభినందనలు అందుకుంటున్న హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు వెంకట గణేష్

మధురపూడి: కోరుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అంగారపు వెంకటగణేష్ హ్యాండ్‌బాల్ సెలక్షన్స్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. అతడిని మండల విద్యాశాఖాధికారి టి.కుశలవదొర, హెచ్‌ఎం మణికుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఇటీవల కాకినాడ జిల్లాలో నిర్వహించిన ఈ సెలక్షన్స్‌లో గణేష్ ప్రతిభను చూపాడు, చాకచక్యంగా ఆడడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీంకు ఎంపికయ్యాడు. వచ్చే సంవత్సరం జనవరిలో తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ నగర్‌లో జాతీయ స్థాయి పోటీలు జరగనున్నాయి. వీటిలో రాష్ట్రం తరపున ఆడతాడు, కనుక వెంకటగణేష్‌ను ఎంఈఓ కుశలవదొర, ఉపాధ్యాయులు కల్సి పుష్ప గుచ్ఛం అందించి అభినందించారు.

మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం



నన్నయ యూనివర్సిటీలో డాక్టర్ అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



సంపరలో అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొంకుదురులో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

బిక్కవోలు: శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అని కొంకుదురు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మల్లిపూడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగానే కాకుండా దేశ రాష్ట్రపతిగా కలాం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణసాయి, పడాల ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మణరెడ్డి, మహ్మద్ వలీషా తదితరులు పాల్గొన్నారు.

'నన్నయ'లో అబ్దుల్ కలామ్ జయంతి

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. దేశం కోసం, ప్రజల కోసం ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా మనమంతా పయనించాలనే సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.విజయనిర్మల, వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: మిస్సైల్ ఆఫ్ ఇండియా, పీపుల్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అబ్దుల్‌కలాం అని సంపర జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం విజయలక్ష్మి అన్నారు. పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అబ్దుల్‌కలాం చిత్రపటానికి ఇన్‌చార్జి హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అబ్దుల్ కలాం జీవిత చరిత్ర తెలుసుకుని వారి నచ్చిన విధంగా పుస్తకాలు తయారుచేయించారు. వారికి నచ్చిన అంశాలపై ఉపన్యాసాలు చెప్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడిన యోధుడు సాయిబాబా



సంతాపం తెలుపుతున్న ఏపీఆర్‌సీఎస్, ఏఐఎస్టీయూ సంఘాల సభ్యులు

రాజానగరం: పీడిత ప్రజల హక్కుల కోసమే పోరాడిన యోధుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా అని, ఆయన మరణం పేద ప్రజలకు తీరని లోటని ఏపీఆర్‌సీఎస్, ఏఐఎస్టీయూ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధి, రచయిత, ఉద్యమకారుడు, ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాప సూచకంగా స్థానిక రావులచెరువు గట్టున మంగళవారం నిర్వహించిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అర్బన్ నక్సలైట్‌గా, మావోయిస్టుగా ముద్రవేసుకునర్న పదేళ్లకు పైగా అనారోగ్యంతోనే జైలు శిక్ష అనుభవించారన్నారు. ఆ పదేళ్ల యూనివర్సిటీ నుంచి ఆయన కుటుంబానికి వేతనం అందించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఆర్‌సీఎస్, ఏఐఎస్టీయు సంఘాల ప్రతినిధులు కుంచె అంజిబాబు, జి.నారాయణరావు, కె.మహాలక్ష్మి, డి.సత్తిబాబు, ఆర్.తమ్మిరాజు, వర్ధనపు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అలాగే అఖిల భారత రైతు కూలీ సంఘంగా జిల్లా శాఖ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో రాజానగరంలో ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాప సభ జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

23న వైఎస్సార్ సీపీ నేతలకు సత్కారాలు



అనపర్తిలో పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: ఈనెల 23న బిక్కవోలులో వైఎస్సార్ సీపీ నేతలకు సన్మానాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవల నూతనంగా నియమితులైన వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా, తూర్పుగోదావరి జిల్లా నూతన అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబులను అభినందిస్తూ సత్కరించనున్నామన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల పార్టీ కన్వీనర్లు సత్తిరామకృష్ణారెడ్డి, పి.బుజ్జి, గుత్తుల రమణ, నల్లా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరిలో మానుపండు తెగులు నివారణకు చర్యలు



గుమ్ములూరు పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ



సింగంపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ కృష్ణ

మధురపూడి: గింజ పాలుపోసుకునే దశలో ఉన్న వరిపంటకు మాను పండు తెగులు సోకే అవకాశం ఉందని, సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా దాన్ని అరికట్టవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు తెలిపారు. మంగళవారం కోరుకొండ మండలం గుమ్ములూరు, బుచ్చెంపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతన్నలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వర్షాల ఉధృతి తీవ్రంగా ఉండడంతో మాగుడు తెగులు రావచ్చని, దాని నివారణకు కూడా ఈ మందు పని చేస్తుందన్నారు. ప్రోపికొనజోల్–1 మిల్లీలీటరు ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. సార్వా పంటను కోయడానికి వారం రోజులు ముందుగా, పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకోవాలన్నారు. ఇది దాళ్వా సీజన్‌లో పంట దిగుబడి పెరగడానికి దోహదపడుతోందన్నారు. ఎలుకల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గుమ్ములూరు సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత నక్కా రాంబాబు, శాఖ ఏడీ మల్లికార్జునరావు, డీఆర్‌సీ ఏడీ రమలక్ష్మి, అగ్రిల్యాబ్ అధికారిణి రామతులసి, ఆ శాఖ కోరు కొండ మండలాధికారిణి గౌరీదేవి, రైతులు పాల్గొన్నారు.

రైతుల మేలు కోసమే పొలం పిలుస్తోంది

రంగంపేట: రైతుల మేలు కోసమే ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తోందని అనపర్తి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ డీవీ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని సింగంపల్లి, నల్లమిల్లి గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పంటలను పరిశీలించి అనంతరం రైతులకు పంట నమోదు ఆవశ్యకత గురించి, పీఎం కిసాన్ లబ్ధిదారుల యొక్క సమస్యల గురించి వివరించారు. ఎలుకల నివారణకు నూకల్లో కలిపిన బ్రోమోడయోలిన్ మందును రైతులకు సరఫరా చేశారు. ఉద్యాన శాఖ అధికారి అరవింద్ మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు నూరు శాతం రాయితీపై అందిస్తున్నామన్నారు. డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు సబ్సిడీపై ఇస్తామన్నారు. పశుసంవర్ధక శాఖలో ప్రస్తుతం టోటల్ మిక్స్‌డ్ రేషన్, పశుకిసాన్ క్రెడిట్ కార్డు స్కీమ్స్ గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టా శ్రీను, సర్పంచ్‌లు శివశంకర ఆనంద్, నల్లా పద్మశ్రీ, రైతులు పాల్గొన్నారు.

గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం



సీతానగరం ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు రాజు

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరం ప్రభుత్వ హైస్కూల్లో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం హెచ్‌ఎం ఎం.వీరభద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు పాల్గొని, విద్యార్థులకు చేతుల పరి శుభ్రతపై అవగాహన కల్పించారు. చేతుల శుభ్రపర్చుకొని ఆహార పదార్థాలు తీసుకోవాలని, లేని పక్షంలో చేతుల ద్వారా బ్యాక్టీరియా లోపలికి ప్రవేశించి పలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సతీష్‌బాబు, ఏఎన్‌ఎంలు సలీమా, మున్నీషా బేగం, ఆశా వర్కర్లు కుమారి తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతను పాటించాలి

బిక్కవోలు: ప్రతిఒక్కరూ చేతుల పరిశుభ్రతను పాటించాలని పందలపాక శ్రీపడాల పెదపుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ హ్యాండ్ వాష్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చేతుల పరిశుభ్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీడీ యువరాజారెడ్డి చేతులు శుభ్రం చేసుకునే ఆరు పద్ధతులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న 'పొట్టేలు' టీం



కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న పొట్టేలు బృందం

రాజానగరం: స్థానిక గాంధీ బొమ్మ దిగువ రోడ్డులో కొలువైన కనకదుర్గ అమ్మవారిని 'పొట్టేలు' సినిమా బృందం మంగళవారం దర్శించుకుంది. హీరో యువచంద్ర కృష్ణ, హీరోయిన్ అనన్య నాగేళ్ల, సింగర్ నోయల్, మేనేజర్ వంశీకృష్ణ, డైరెక్టర్ సాహిత్ మోతుకూరి ఈ బృందంలో ఉన్నారు.

17న ఉచిత కంటి వైద్య శిబిరం

పెదపూడి: ఈ నెల 17న పెదపూడిలో శ్రీసత్యా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సేవా సమితి కాకినాడ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ గోవింద రాజుల చౌదరి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ వేమగిరి పరమహంస యోగానంద నేత్రాలయం ఆధ్వర్యంలో శిబిరం జరుగుతుందన్నారు. కంప్యూటర్ ద్వారా చత్వార, తలపోటు పరీక్షలు చేసి మందులు ఇస్తారన్నారు. కంటిలో శుక్లాలు ఉన్న వారికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు ఉచితంగా చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు దరఖాస్తులు

సీతానగరం: పట్టభద్రుల ఓటు నమోదుకు సత్వరమే దరఖాస్తులు అందించాలని తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ మంగళవారం కోరారు. ఇప్పటి వరకు 1,500 దరఖాస్తులు తీసుకువెళ్లారని వివరించారు. అందులో కేవలం సుమారు 130 మంది ఓటరు నమోదుకు దరఖాస్తులు అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితా పునర్నిస్తుందని, ఇందుకు మండలంలో ఆర్డినరీ రెసిడెన్సీ అయి ఉండి, 2024 నవంబర్ ఒకటికి పట్టభద్రులుగా మూడు సంవత్సరాలు పూర్తయి ఉండాలన్నారు. ఓటరు నమోదుకు తీసుకువెళ్లిన దరఖాస్తులను స్థానిక తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో అందించాలన్నారు. ఈనెల 23 వరకూ గడువు ఉన్నందున సత్వరమే దరఖాస్తులు అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు

పరిశోధనలకు అంతర్జాతీయ ప్రోత్సాహం

రాజానగరం: పరిశోధనలు చేసే వారికి అంతర్జాతీయంగా కూడా ప్రోత్సాహం లభిస్తుందని దక్షిణ కొరియాలోని చుంగ్ ఆంగ్ యూనివర్సిటీలోని యానిమల్ బయోటెక్నాలజీ, బీఈటీ పరిశోధన కేంద్రం బ్రెయిన్ పూల్ రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.గంగరాజు అన్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో ఫీడ్ విభాగం ఆధ్వర్యంలో బహుళ ఫంక్షనల్ అప్లికేషన్స్‌లో ×నానో టెక్నాలజీ – పురోగతి₹ అనే అంశంపై మంగళవారం జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నానో టెక్నాలజీ అంటే నానో స్కేల్ వద్ద అణువులు, అణువులను మార్చడం ద్వారా నిర్మాణాలు, పరికరాలు, వ్యవస్థలను రూపొందించడం, ఉత్పత్తి చేయడం, ఉపయోగించడం కోసం అంకితమైన సైన్స్, ఇంజినీరింగ్ శాఖ సూచిస్తుందన్నారు. ఇటీవల నానో టెక్నాలజీని ఏయే రంగాలలో, ఏవిధంగా వినియోగిస్తున్నారో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.జాయనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవీమాతకు తామర గింజల చీర సమర్పణ



దేవీ మాతకు అలంకరించిన చీర

రాజానగరం: మండలంలోని చక్రద్వారబంధం, దేవీచౌక్‌లో కొలువైన దేవీ మాతకు పోక చెక్క, తామర గింజలతో తయారు చేసిన చీరను అదే గ్రామానికి చెందిన నిడదవోలు కనకాచారి కుటుంబ సభ్యులు మంగళవారం సమర్పించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు అమ్మవారికి బోనాలను సమర్పించారు.